గుట్ట వృద్ధుల సంక్షేమ భవన నిర్మాణానికి సహకారం

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 11 : యాదగిరి గుట్టలో తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటి జన్స్ అసోసియేషన్ (టాస్కా) సంక్షేమ భవన నిర్మాణానికి స్థల సేకరణతోపాటు భవన నిర్మాణానికి ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తా మని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలోని పద్మశాలి భవనంలో టాస్కా మండలాధ్యక్షుడు ముడుంబై జయమోహ నాచార్య అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పోస్టర్ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుం దన్నారు. కార్యక్రమంలో టాస్కా రాష్ట్ర అధ్య క్షుడు పి.నరసింహారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతికంఠం పూర్ణచందర్‌రాజు, యర్రగుంట వెంకటేశం, అఖిల భారత పద్మ శాలి సత్రం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు, ప్రధాన కార్యదర్శి పులుగం చక్ర పాణి, నాయకులు దేవదాసు, వెంకటేశం, జోగయ్య పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

● ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్/ వలిగొండ, ఏప్రిల్ 11 : రైతులు పండించిన పంటను దళారు లకు అమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని తుక్కాపురంలో, వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కె ట్‌లో, అరూరు, వేములకొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా లను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. అనం తరం మల్లేపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారు బండి నర్సింహ ఇంట్లో భోజనం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. భువనగి రిలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, వలిగొండలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమానాయక్, పీఏ సీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, తాసీ ల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ కేదారేశ్వర్, ఆర్‌ఐ కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అనాథ పిల్లల కోసమే బాలసదన్ భవనం : ఎమ్మెల్యే

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 11 : అనాథ, పాక్షిక అనాథ పిల్లల కోసమే బాలసదన్ భవనం నిర్మించుకుంటున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్ట ణంలోని సింగన్నగూడెం కాలనీలో రూ.1.34కోట్ల అంచనాతో చేపట్టనున్న బాలసదన్ భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో 6నెలల్లో పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, ఏసీడీపీఓ రమ, బీఆర్‌బీ కో ఆర్డినేటర్ అనంతలక్ష్మి, నాయ కులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్ : ప్రభుత్వ ధాన్యం కొను గోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవా లని ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాల న్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నాయకులు బోయ దేవేందర్, బక్క శ్రీనాథ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్వేపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆత్మకూరు (ఎం) : మండలంలోని సర్వే పల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ లావణ్య ప్రారంభించారు. ఏపీఎం కిరణ్, ఆర్‌ఐ మల్లికార్జున్‌రావు, ఏఈఓ మనీషా, సీసీలు వెంకన్న, భాస్కర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఐలయ్య తీరు మార్చుకోవాలి : బీఆర్‌ఎస్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్

ఆలేరు రూరల్, ఏప్రిల్ 11 : చెరువులకు నీళ్లు అందించాలని వేడు కున్న రైతులపై ఆగ్ర హించి అవమానపర్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వైఖరి భవిష్యత్ లోనైనా మారాలని బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొలనుపాకలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు అందక పంటలు ఎండి పోయి తీవ్రంగా నష్టపోయామని ఎమ్మె ల్యేకు చెప్పుకొన్న రైతుల పట్ల దురుసుగా మాట్లాడడం బాధాకరమన్నారు. రైతులను ఓదార్చి ధైర్యం చెప్పవలసిన ఆయన.. ఇలా నిర్లక్ష్యంగా వెళ్లిపోవడం సరికాదని పేర్కొ న్నారు. పంట నష్టపోయిన రైతులకు పరి హారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమావేశంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్య క్షుడు జంగ స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె మల్లేశ్‌గౌడ్, నాయకులు అంజయ్య, భాను చందర్, నరేందర్, కాలేందర్, భాస్కర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

డీసీపీ అక్షాంశ్‌యాదవ్‌కు సన్మానం


డీసీపీ అక్షాంశ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న యాదవ మహాసభ కమిటీ సభ్యులు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 11 : డీసీపీ కార్యాలయంలో డీసీపీ అక్షాంశ్‌యాదవ్‌ను అఖిల భారత యాదవ మహా సభ ఆధ్వర్యంలో శుక్రవారం గొంగడి, శాలువాతో సన్మా నించారు. కార్యక్రమంలో కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ అయోధ్య, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సతీశ్, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీనివాస్, విద్యావంతుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్, గొర్ల కాపరుల సహకార సంఘం మండలాధ్యక్షులు రమేశ్, బాల కృష్ణ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేసిన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

చౌటుప్పల్, ఏప్రిల్ 11 : చౌటుప్పల్ బార్ అసోసియే షన్ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షు డిగా బాల్యం వెంకటచలపతి, ఉపాధ్యక్షుడిగా రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శిగా పడమటి మహి పాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అల్లి స్వాతి, కోశాధికారిగా జెల్లా రమేశ్, గ్రాంథా లయ కార్యదర్శిగా జక్కర్తి శేఖర్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా దేశగోని శ్రీశైలం, మహిళా ప్రతినిధిగా నకిరేకంటి జ్యోతి, కార్య వర్గ సభ్యులుగా మహ్మద్ ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కానుగుల వెంకటయ్య, చెన్నూరు రాధాకిషన్‌రావు, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, తాడూరి పరమేశ్, తడక మోహన్, ముత్యాల సత్తిరెడ్డి పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి : సీడీపీఓ

మాట్లాడుతున్న సీడీపీఓ జ్యోత్స్న

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 11 : అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు, బాలింతలు, గర్భిణులు చిరు ధాన్యాలతో తయారు చేసిన పోషక విలు వలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సీడీపీఓ జ్యోత్స్న అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్లో శుక్రవారం ఏర్పాటు చేసిన పోషకపక్షం కార్యక్రమంలో ఆమె మాట్లా డారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వాణిశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు ధనమ్మ, శ్రీవాణి, ఆశ కా ర్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక మార్పు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి పూలే

● ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి అర్బన్ : పూలే విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు

మోత్కూరులో పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 11: సాంఘిక దురాచాలకు వ్యతిరేకంగా పోరాడి సామాజిక మార్పు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జగదేవ్ పూర్ చౌరస్తా సమీపంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్ర వారం పూలే 199వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ఎమ్మెల్యే పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. దేశంలో ఎన్నో మార్పులకు జ్యోతిబా పూలే కారణమన్నారు. మహనీయుల జయం త్యుత్సవాలను అధికారికంగా జరుపుకోవడం సంతోషకరమని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రేఖ, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, గ్రంథా లయ చైర్మన్ ఆవేజ్ చిస్తీ పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతికి పూలే కృషి - ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీ యుడు మహాత్మా జ్యోతిబాపూలే అని తుంగ తుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరులో శుక్రవారం పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా పూలే సేవలను కొనియాడారు. అదేవి ధంగా బీఆర్‌ఎస్ నాయకులు పూలే విగ్రహానికి నివాళి అర్పించారు. మండలాధ్యక్షుడు పొన్నె బోయిన రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్రనాథ్, యాకూబ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా పూలే జయంతి వేడుకలు

చౌటుప్పల్/ భూదాన్ పోచంపల్లి/ యాద గిరిగుట్ట/ ఆలేరు రూరల్/రాజాపేట/ వలి గొండ/ బీబీనగర్/ రామన్నపేట/ అడ్డగూ డూరు/ మోటకొండూర్/ ఆలేరు టౌన్/ బొమ్మలరామారం : జిల్లా వ్యాప్తంగా జ్యోతి బాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటా లకు నివాళులర్పించి సేవలను కొనియాడారు. చౌటుప్పల్ పట్టణంలోని సీపీఎం కార్యాల యంలో పూలే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల హీన వర్గాల బాంధవుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వీరమళ్ల కార్తీక్‌గౌడ్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళుల ర్పించారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో జ్యోతిబాపూలే విగ్ర హానికి పలువురు నాయకులు నివాళులర్పిం చారు. పోచంపల్లిలో బహుజన ప్రజాశక్తి ఆధ్వ ర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. యాదగిరిగుట్టలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళుల ర్పించారు. ఆలేరు బస్టాండ్ వద్ద పూలే విగ్రహా నికి మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంక రయ్య బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి నివాళుల ర్పించారు. విద్యావేత్త బండిరాజుల శంకర్, కమిషనర్ డి.శ్రీనివాస్ పూలేకు నివాళి అర్పిం చారు. ఆలేరు మండలం కొలనుపాకలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. రాజాపేట ఎంపీడీఓ కార్యాలయంలో పూలే చిత్రపటానికి తాసీల్దార్ అనిత, ఎంపీ డీఓ నాగవేణి, నాయకులు నివాళులర్పిం చారు. వలిగొండలో సీపీఎం ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. బీబీనగర్‌లోని ప్రధాన కూడలిలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలే చిత్రపటానికి నివాళులర్పిం చారు. రామన్నపేట తాసీల్దార్ కార్యాల యంలో తాసీల్దార్ లాల్‌బహదూర్, సిబ్బం దితో పూలే చిత్రపటానికి నివాళి అర్పించారు. అడ్డగూడూరులో అంబేద్కర్ చౌరస్తా వద్ద పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మోటకొండూర్‌లోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో పూలే జయంతి నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి ఉపాధ్యా యులు నివాళులర్పించారు. బొమ్మలరా మారం మండల కేంద్రంలో సీపీఐ కార్యాల యంలో పూలే జయంతిని నిర్వహించారు.

బలహీనవర్గాల కోసం పోరాడిన మహనీయుడు పూలే

● మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 11 : అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా సమీపంలోని పూలే విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కుల వివ క్షకు వ్యతిరేకంగా పోరాడిన పూలే ఆశయాల సాధన కోసం పనిచేయాలన్నారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు జడల అమరేందర్‌గౌడ్, కొలుపుల అమరేందర్, ఎన్నబోయిన ఆంజనేయులు, పెంట నర్సింహ, చింతల కిష్టయ్య, సిద్దుల పద్మ, పట్టణ, మండల అధ్యక్షులు ఏవీ కిరణ్‌కు మార్, జనగాం పాండు, నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : సీపీఎం కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

ఆలేరు టౌన్ : పూలే విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్‌ఎస్ నాయకులు

బీబీనగర్ : జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి

ఆలేరు రూరల్, ఏప్రిల్ 11 : మండ లంలోని శారాజీపేట గ్రామంలో తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దూడల ఆంజనేయులుగౌడ్ (45) శుక్రవారం ఉదయం కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. తీవ్ర గాయాలైన ఆయనను గమనించిన స్థానికులు ఆలేరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించ డంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకె ళ్లారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆంజనేయులుకు భార్య, కుతూరు, కుమారుడు ఉన్నారు.

15న ఇసుక వేలం

చౌటుప్పల్, ఏప్రిల్ 11 : మండలంలో సీజ్ చేసిన 30 టన్నుల ఇసుకను ఈ నెల 15న బహిరంగ వేలం వేస్తు న్నట్లు తాసీల్దార్ హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. తాసీల్దార్ కార్యాలయం ఎదుట వేలం పాట నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొని సొంత ఖర్చుతో రవాణా చేసుకోవాలని సూచిం చారు. వేలం పాడేవారు తప్పనిసరిగా నిర్మాణ అనుమతుల పత్రాన్ని సమర్పించాలని తెలిపారు.

వేములకొండ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ

వలిగొండ, ఏప్రిల్ 11 : మండలంలోని వేములకొండ అంగన్‌వాడీ కేంద్రం-3లో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్ అనూరాధ మాట్లాడుతూ గర్భిణులకు మొదటి వంద రోజులు గోల్డెన్ డేస్ అని, పౌష్టి కాహారం తీసుకోవాలని అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సువర్ణ, ఎంపీహెచ్ సుస్మిత, కృష్ణవేణి, సూర్యకళ, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి : సీపీఎం

బొమ్మలరామారం, ఏప్రిల్ 11 : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు, పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 11సంవత్సరాల్లో వంట గ్యాస్ ధర 130 శాతం, పెట్రోల్ 51శాతం, డీజిల్ ధర 74శాతం పెరిగిందన్నారు. నిరుపేదలపై భారం తగ్గించడా నికి కేంద్రం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు పున్నమ్మ, మధు, లక్ష్మయ్య, యాదయ్య, లక్ష్మి, కిష్టమ్మ, రాములు, వెంక టమ్మ, పోచమ్మ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : తాసీల్దార్

అడ్డగూడూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిశీలిస్తున్న తాసీల్దార్ శేషగిరిరావు

అడ్డగూడూరు, ఏప్రిల్ 11 : ధాన్యం కొనుగోళ్లను వేగ వంతం చేయాలని తాసీల్దార్ శేషగిరిరావు అన్నారు. మండల కేంద్రంతోపాటు మానాయికుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. వర్షాలు పడుతున్నందున ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పి ఉంచా లన్నారు. ఆయన వెంట ఏఓ పాండురంగాచారి ఉన్నారు.

'యువ వికాసం' దరఖాస్తు చేసుకోవాలి

తుర్కపల్లి, ఏప్రిల్ 11 : రాజీవ్ యువ వికాసం పథకా నికి ఆసక్తి కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి శుక్రవారం ఒక ప్రకటనలో సూచిం చారు. యువతీ, యువకులు ఈ నెల 14వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 15నుంచి ఎంపీడీఓ కార్యాల యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 11 : శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శుక్ర వారం హైదరాబాద్‌లోని ఆయన నివా సంలో బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి కలి శారు. ఈ నెల 12న తన కుమార్తె మైత్రిరెడ్డి వివాహానికి హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆయన వెంట నాయకులు రవి, శేఖర్ ఉన్నారు.

దాశవ్వకు పింఛన్ పునరుద్ధరణ

● నమస్తే తెలంగాణ కథనానికి స్పందించిన అధికారులు

పింఛన్ పైసలతో దాశవ్వ

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11 : 'పింఛన్ పైసలు వస్తాయని కలలో కూడా అనుకో లేదు. ఎనిమిది నెలల సంది పింఛన్ ఇప్పించాలని పోస్ట్ ఆఫీసు, గ్రామ పంచాయతీ చుట్టూ తిరుగుతున్నా అధికా రులు పట్టించుకోలే. తెలంగాణ పేపర్ల నాకు ఫించన్ వస్తలేదు అని రాసిర్రు. అది చూసిన పెద్ద సార్లు ఈ నెల నాకు పింఛన్ ఇచ్చారు. నాకెవరూ లేరు. పింఛన్ పైసలతోటే బతుకు తున్న. పింఛన్ వచ్చేటట్టు చేసి నాకు సాయం చేసిన పేపరోళ్లకు జీవితాంతం రుణపడి ఉంటా.' అని మండల కేంద్రానికి చెందిన ఒంటరి వృద్ధురాలు దాశవ్వ తెలి పింది. దాశవ్వకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో గత సంవత్స రంలో మూడు నెలల పాటు ఆసరా పింఛన్ తీసుకోలేదు. దాంతో ఆగస్టు నెల నుంచి పింఛన్ నిలిచిపోయింది. పింఛన్ డబ్బులు రాకపోవడంతో దాశవ్వ తీవ్ర ఇబ్బందులు పడుతుండగా.. నమస్తే తెలంగాణ దినపత్రికలో మార్చి 25న 'పింఛన్ ఇప్పించండి సారూ' అనే కథనం ప్రచురితమైంది. ఈ కథ నానికి స్పందించిన అధికారులు పింఛన్‌ను పునరుద్ధరించి దాశవ్వకు శుక్రవారం ఈ నెల పింఛన్ డబ్బులు అందజేశారు.

గ్యాస్ ధరలు తగ్గించాలి : సీపీఎం

రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

వలిగొండ, ఏప్రిల్ 11 : పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భువనగిరి – నల్లగొండ ప్రధాన రహదారిపై శుక్రవారం రాస్తారోకో నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల కార్య దర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి నిరుపేదల మీద మోయలేని భారం వేసిందన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కవిడె సురేష్, సత్తయ్య, ఇందిర, మత్స్యరాణి, సుందరయ్య, రవి, మధు పాల్గొన్నారు.

ముత్యంగౌడ్ చిత్రపటానికి నివాళి

ముత్యంగౌడ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 11 : మండలం లోని ఉప్పలపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల సరిత భర్త ముత్యంగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శుక్ర వారం ఆయన దశదిన కర్మ సందర్భంగా ముత్యంగౌడ్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకులు నివాళులర్పిం చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్య క్షుడు బాషబోయిన ఉప్పలయ్య, మాజీ సర్పంచులు లగ్గాని రమేశ్‌గౌడ్, నాయిని నర్సింహా రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, యశ్వంత్‌కుమార్, మహేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన : ఎంఈఓ

బడిబాట కార్యక్రమంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఈఓ రమేశ్

రాజాపేట, ఏప్రిల్ 11 : ప్రభుత్వ పాఠశా లల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ చందా రమేశ్‌గుప్తా అన్నారు. మండలంలోని దూది వెంకటాపురంలో శుక్ర వారం బడిబాట కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యా ర్థుల తల్లిదండ్రు లను, గ్రామ పెద్ద లను కలిసి ప్రభుత్వ పాఠశా లల ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు విజ యలక్ష్మి, స్వరూప, ఉపాధ్యాయులు నర్సిం హచారి, రవీందర్, శ్రీనివాస్, ఎలేందర్‌రెడ్డి, కనకయ్య, మధు, అఖిల్ పాల్గొన్నారు.

'చేనేత కళాకారుల రుణాలను మాఫీ చేయాలి'

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసిన చేనేత సంఘం నాయకులు

ఆలేరు టౌన్, ఏప్రిల్ 11 : చేనేత కళాకారుల వ్యక్తిగత రుణాలను పూర్తిస్థా యిలో మాఫీ చేయాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం చేనేత కార్మికుల సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి, జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు, చేనేత కళాకారులు గట్టు రాజు, మెరుగు శ్రీధర్, ఎలగందుల సిద్దులు, అమృతం నర్సింహులు పాల్గొన్నారు.

అధికారులు సమయపాలన పాటించాలి

● జడ్పీ సీఈఓ శోభారాణి

ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ శోభారాణి

బొమ్మలరామారం, ఏప్రిల్ 11 : అధికారులు, ఉద్యోగులు విధుల నిర్వహ ణలో సమయపాలన పాటించాలని జడ్పీ సీఈఓ ఎన్.శోభారాణి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను పరిశీలించారు. రంగాపూర్‌లోని నర్సరీని, ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల గురించి అధికారులకు సూచనలు చేశారు. అధికా రులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆమె వెంట ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్‌రావు, ఎంపీఓ మాలిని, సూపరింటెం డెంట్ జ్ఞానప్రకాశ్‌రెడ్డి, ఏపీఓ శ్రీలక్ష్మి ఉన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 11 : నృసింహ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పునరావాస గ్రామంలో సమస్యలు పరిష్కరించి, నష్టపరిహారం త్వరగా అందజేయాలని కోరారు. నష్టపరిహారం సంబంధించి మంత్రులతో మాట్లాడుతున్నానని, సాధ్య మైనంత త్వరగా అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉడుత శారదాఆంజనేయులు, నాయకులు నకిరేకంటి నర్సిం హగౌడ్, పరమేశ్‌కుమార్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎస్‌ఐ ఉపేందర్

క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ ఉపేందర్

మోటకొండూర్, ఏప్రిల్ 11 : క్రీడలతో మానసికోల్లాసంతోపాటు స్నేహ భావం పెరుగుతుందని ఎస్‌ఐ నాగుల ఉపేందర్ అన్నారు. చామల ఫౌండేషన్ చైర్మన్ చామల భానుచందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మోటకొండూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లను మండల కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనా లకు దూరంగా ఉండాలని, సన్మార్గంలో పయనించాలని సూచించారు. భాను చందర్‌రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 12నుంచి 18 వరకు టీమ్‌లను ఉచితంగా రిజిస్టర్ చేసుకుంటామని తెలిపారు. క్రీడలను 20నుంచి నిర్వహిస్తామని తెలి పారు. న్యాయవాది సామ రాజేందర్‌రెడ్డి, చామల ఫౌండేషన్ సభ్యులు సురేశ్ రెడ్డి, శ్రీకాంత్, సంపత్, ప్రవీణ్, రవి, భీమార్జున్, సంజయ్, మహమ్మద్ ఇర్ఫాన్, అవినాశ్, మణి, కార్తీక్, మహేందర్‌రెడ్డి, చరణ్, నవీన్ పాల్గొన్నారు.

చేనేత సహాయకుని పొదుపు పెంపునకు జీఓ జారీ

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 11 : త్రిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా సహాయ కుని పొదుపు వాటా రూ.600ను 800 రూపాయలుగా పెంచుతూ రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు జీఓ జారీ చేశారని పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సహాయకుని పొదుపు పెంపునకు హ్యాండ్లూమ్ కమిషనర్ శైలజ రామయ్యర్ జీఓ జారీ చేశారని పేర్కొన్నారు. వాటా పెంపునకు ఆర్డర్ ఇప్పిం చిన మంత్రి తుమ్మల, హ్యాండ్లూమ్ కమిషనర్, రాష్ట్ర చేనేత నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.